# ‘డబుల్’ కల నెరవేరిన వేళ!

- పాక్‌పట్లలో 50 ఇండ్లు అందజేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- ఆనందంలో లబ్ధిదారులు



ఆనందం వ్యక్తం చేస్తున్న సురేశ్వర మనీబాయి

**ప్రభుత్వం కృత నిశ్చయం.. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక కృషితో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయింది. పేదల ఇంటి కలను సర్కారు నెరవేర్చింది. హామీని తీర్చింది. సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో 50 ఇండ్లను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఎన్నో ఎండ్ల ప్రజల కల నెరవేరింది. దీంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. - సోన్, జూలై 3**

**■ 20 ఏళ్ల కింద వచ్చి స్థిరపడ్డాం..**

మహారాష్ట్ర నుంచి పాక్‌పట్ల గ్రామానికి 20 ఏళ్ల కింద వచ్చి ఇక్కడే దోబీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. నాకు ఐదుగురు బిడ్డలు. బిడ్డల పెండ్లి చేసినాం. కానీ సొంత ఇంటి నిర్మాణానికి ఈ రోజుల్లో చాలా కష్టమే. ప్రభుత్వమే డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించి మా గరీబోళ్లకు ఇవ్వడంతో ఎంతో సంతోషంగా ఉంది. అందరం బట్టలు ఉతికి వచ్చిన డబ్బులతో సంతోషంగా జీవిస్తున్నాం. ఇన్ని రోజులు కిరాయి ఉన్న ఒక బాధ ఉండేది. ఇప్పుడు సొంత ఇల్లు ప్రభుత్వమే కట్టి ఇవ్వడంతో ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

**- సురేశ్వర మనీబాయి(పాక్‌పట్ల)**

**■ పింఛన్‌తో పాటు డబుల్‌బెడ్రూం ఇల్లు.**



నా పేరు భూమవ్వ, మా ఆయన పేరు గోవింద్. మాకు ఇద్దరు బిడ్డలు. పెద్ద బిడ్డ పెండ్లి అయిపోయింది. బిడ్డకు కూడా కల్యాణలక్ష్మి పథకం కింద రూ. 1,0116 వచ్చాయి. చిన్న బిడ్డ చదువుకుంటున్నది. ఎన్నో ఏళ్ల నుంచి మాకు సొంతిల్లు కావాలనే కళ ఉండేది. ఇప్పుడు అది నెరవేరింది. నేను దివ్యాంగురాలును. నాకు ప్రభుత్వం రూ. 3,016 నుంచి నెలనెలా వస్తున్నాయి. మా ఆయన కూలీ పని చేసి వచ్చిన డబ్బులు, నా డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నాం. కిరాయికే సగం పైసలు పోయేవి. ఇప్పుడు ఆ ఇల్లు బాధ దూరమైంది. సంతోషంగా ఉంది.

**- సోలాల భూమవ్వ గోవింద్(పాక్‌పట్ల)**

**కిరాయి ఇంట్లో ఉండి.. సొంత ఇంటికి...**



పాక్‌పట్ల గ్రామంలో ఒక చిన్న ఇంట్లో కిరాయికి ఉండి నెలకు రూ. 3వేలు చెల్లిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. నా భర్త వ్యవసాయ కూలీగా పని చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో ఉండి ఎన్నో ఇబ్బందులు పడ్డాం. తమలాంటి పేదవారికి ప్రభుత్వం ఉచితంగా అందమైన భవనాన్ని నిర్మించి ఇవ్వడంతో ఆనందంగా ఉంది. కేసీఆర్ లాంటి సీఎం మంచి ఆలోచనతో పేదవారిని పట్టించుకోవడం అభినందనీయం. సీఎంకేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రత్యేక కృతజ్ఞతలు.

**- మమత, లబ్ధిదారు**



జామ్ కేజీబీవీలో విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

## జామ్ కేజీబీవీలో హెల్త్‌క్యాంప్

సారంగాపూర్, జూలై 3 : మండలంలోని జామ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం వైద్యసిబ్బంది హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది 100 విద్యార్థినులను పరీక్షించారు. జ్వరం, జలుబుతో బాధపడుతున్న ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ వానకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల న్నారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకొని భోజనం చేయాలన్నారు. ఎస్వో అన్నపూర్ణ, ఏఎన్ఎంలు రాధ, సునిత, ఆశ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

## పొనికి మొక్కలతో ప్రయోజనం



పొనికి వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

మామడ, జూలై 3 : పొనికి మొక్కల పెంపకం ఎంతో ప్రయోజనకరమని ఎంపీడీవో రమేశ్ పేర్కొన్నారు. సోమవారం జగదాంబతండాలో నాటిన పొనికి వనాన్ని ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్య బొమ్మల తయారీకి పొనికి కర్ర ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో శివాజీ, పంచాయతీ కార్యదర్శి మంగేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మన్న, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల విభాగాన్ని వినియోగించుకోండి

సారంగాపూర్, జూలై 3 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల విభాగాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదుల విభాగం ఉంటుందన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో సరోజ, ఏవో రాజశేఖర్‌రెడ్డి, ఐకేపీ ఏపీయం మాధురి, ఈజీఎస్ ఏపీవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## అధికారులకు బదిలీలు సహజమే

కుభీర్, జూలై 3 : కుభీర్ తహసీల్ కార్యాలయంలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఆర్ఐ వెంకట రమణ, సీనియర్ అసిస్టెంట్ మోహన్ సింగ్‌ను గురువారం తహసీల్దార్ బత్తుల విశ్వంభర్ శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు బదిలీలు సహజమని, ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తే గుర్తింపు ఉంటుందని పేర్కొ న్నారు. బీఆర్ఎస్ నాయకుడు పానాజీ విజయ్ కుమార్, డీటీ పద్మావతి, ఆర్ఐ నిర్మల, వీఆర్ ఏలు ఖలీల్, పండరి, జూనియర్ అసిస్టెంట్ వకీల్, సీఓ రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, జూలై 3 : తహసీల్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేసిన టీ విజయ్ బదిలీపై కుభీర్‌కు వెళ్తుండడంతో సన్మానించారు. సర్నాపూర్ నుంచి బదిలీపై కుంటాల వచ్చిన ఆర్ఐ అడెల్లుకు స్వాగతం పలికారు. తహసీల్దార్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో రహీం, ఏవో సోమలింగా రెడ్డి, డీటీ నరేశ్ గౌడ్, ఎంఈవో ముత్యం, లక్ష్మీ విశారద పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల అన్నదానం
- తరలివచ్చిన భక్తులు



లక్ష్మణచాంద : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

నిర్మల్ అర్బన్, జూలై 3 : నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ బాలికల గురుకుల పాఠశాలలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్, వెంకట్ వ్యాస మహర్షి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదవ్యాస మహర్షి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు కల్పన, వీణా రాణి, మార్గరేట్, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

**పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో..**

నిర్మల్ టౌన్, జూలై 3 : నిర్మల్‌లోని పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం యోగా గురువు గట్టు అన్నారావును సన్మానించారు. నిర్వాహకులు రాజేశ్వర్‌పాండే, బొజ్జ జనార్దన్, మల్లయ్య, రాజేందర్, బాలాజీ, మహేందర్, నారాయణ పటేల్, చంద్రశేఖర్, సంపత్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. కాగాలోని ఏఎన్‌రెడ్డి కాలనీలో సోమవారం వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ భవనంలో రిటైర్డు ప్రిన్సిపాల్ లింబగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికాస్‌తరంగిణి గౌరవ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, విజయకుమార్, రఘురాజ్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దత్తాత్రేయ నగర్, మంజులాపూర్ సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, జూలై 3 : మండలంలోని మునిపెల్లి గ్రామంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దత్తసాయి ఆలయంలో పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం గోదావరి నది సమీపంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. డప్పువాయిద్యాలు మంగళహారతులతో దత్తసాయి పల్లకీని గ్రామంలోని ప్రధానవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమల్‌కోట పద్మ, ఉప సర్పంచ్ రమేశ్, గ్రామ వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

**న్యూసాంగ్వీలో..**

మామడ, జూలై 3 : మండలంలోని న్యూసాంగ్వీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబాను దర్శించుకున్నారు. అలాగే ఎంపీడీవో రమేశ్ సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోవర్దన్, ఈజీఎస్ ఏపీవో శివాజీ, పంచాయతీ కార్యదర్శి అనసూయ, ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మామడ : న్యూసాంగ్వీ సాయిబాబాను దర్శించుకున్న భక్తులు



మాట్లాడుతున్న వెంకట్